జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, జనవరి 9, 2026 పేజీలు: 8







### డ్రైవింగ్ సమయంలో భద్రతా నియమాలు

# పాటించండి

**స్పీడో మీటర్లకు అమ్మ నాన్న స్టిక్కర్లను అంటించండి**

**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 08 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రం లో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్నారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. జనవరి 1 నుండి ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో విద్యార్థులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ..... మన దేశం లో ప్రతీ సెకండ్ కు ఒక ఆక్సిడెంట్ జరుగుతుందని, భద్రతా నియమాలు పాటిస్తే చాలా వరకు ప్రమాదాల నుండి తప్పించుకోగల్గుతామని తెలిపారు. పేరెంట్స్ డ్రైవింగ్ చేసేటప్పుడు పిల్లలను,

- మిగతా 2లో..

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

# వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి**



2 లో

### క్రీడల వల్ల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో

# కీలకపాత్ర పోషిస్తుంది

**-గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 08: 10వ బెటాలియన్‌లో గత మూడు రోజులుగా నిర్వహించిన అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ఉ2026 ముగింపు వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి

- మిగతా 2లో..



### రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో జిల్లాను మొదటి స్థానంలో

# నిలుపుదాం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

-బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

2 లో





### గ్రామీణ యువత క్రీడల్లో

# రాణించాలి

-మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి

- సీఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రారంభం

- క్రీడలతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన

2 లో

# డ్రైవింగ్ సమయంలో భద్రతా నియమాలు పాటించండి

యువకులు డ్రైవింగ్ చేసేటప్పుడు ఇంట్లో తల్లిదండ్రులను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆక్సిడెంట్ వల్ల తనకు ఎంతో ఇష్టమైన క్రికెట్ ను దేశ జట్టులో ఆడే అవకాశం కోల్పోయానని మంత్రి తన స్వీయ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. మనం భద్రతా నియమాలు పాటించినా ఎదుటి వారు సేఫ్టీ గా రాకపోతే ఇరువురికి ప్రమాదమని తెలిపారు. మన శరీరం లో ప్రతీ అవయవం ముఖ్యమని అందుకే మనం డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి సేఫ్టీ నియమాలు పాటించాలన్నారు. బైక్ లు నడిపేటప్పుడు స్పీడో మీటర్ లకు అమ్మా, నాన్న అని ఉండే విధంగా స్టికర్లను అంటించాలని రవాణా అధికారులకు సూచించారు. లక్ష స్టికర్లకు తానే స్వయంగా డబ్బులు ఇస్తానని, వాటిని ప్రింట్ చేయించి ప్రతీ బైక్ కు అంటించాలని అధికారులను ఆదేశించారు. యువకులు బైక్ లపై స్టంట్లు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కోట శ్రీనివాసరావు,బాబు మోహన్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అజహరుద్దీన్ వంటి ప్రముఖుల కుమారులు కూడా రోడ్డు ఆక్సిడెంట్ లో మృత్యువాత పడ్డారని మంత్రి గుర్తు చేశారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో జిల్లాను మొదటి స్థానంలో నిలుపుదాం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (ప్రజా జ్యోతి):**
రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ.డి. ఒ .సి ప్రాంగణం నుండి నల్ల చెరువు వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ డి సునీత తో కలిసి జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి తాము కూడా ఎప్పటికీ సహకరించబోమని కరాఖండిగా చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వ సిబ్బంది కూడా ప్రతి ఒక్కరు నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో వనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానం లో నిలుపుదామని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. కాలికో, చేతికో ప్రమాదం జరిగితే కృత్రిమ అవయవాలను అమర్చడానికి వీలుంటుంది కానీ తలకు గాయాలయితే ప్రాణాలకే ప్రమాదం కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. రోడ్ సేఫ్టీ పై పత్రిక విలేకరులు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కథనాలు రాయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు మనం పాటించడమే కాకుండా ఎదుటివారిలో కూడా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రత వారోత్సవాలను మార్చి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ డి సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ద్వారా నిత్యం ఎంతో మంది మరణిస్తున్నారని, కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకి ఆధునిక ద్విచక్ర వాహనాలు కొనివ్వడమే కాకుండా వారు అత్యధిక వేగంతో వెళ్లకుండా కంట్రోల్ కూడా చేయాలన్నారు. యువత అధిక వేగం వల్ల అనర్థాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. యువత కొంతమంది స్టైల్ కోసం హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యం చేస్తారని, ఆ పద్ధతి ప్రాణాలకే ముప్పు తెస్తుందని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరు బైక్పై వెళ్లేటప్పుడు రోడ్ సేఫ్టీ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ ధరించి వెళ్లాలని తెలియజేశారు. బైక్ ర్యాలీ సందర్భంగా నల్లచెరువు కట్టపై రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, ఇతర అధికారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామీణ యువత పల్లె స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల వరకు క్రీడల్లో రాణించాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్ ప్రధాన స్టేడియంలో నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ (సీఎం కప్) టార్చ్ ర్యాలీని జిల్లా ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి టార్చ్ వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ, సీఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, వారి ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ వేదికలపై చాటేలా ప్రోత్సహించడమేనని తెలిపారు. పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందన్నారు. కష్టపడి సాధన చేస్తే పల్లె స్థాయి నుంచి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు, క్రీడాకారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత విషయాన్ని విద్యార్థులు తమ తల్లిదండ్రులు, పెద్దలు, స్నేహితులకు కూడా చేరవేయాలని కోరారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచిస్తూ, యువత రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం కుటుంబాలకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని స్పష్టం చేశారు.
అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, సీఎం కప్ ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి సాధన చేసి జిల్లా మాత్రమే కాక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ఠలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ, మద్యం, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల అలవాటు ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాక కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. యువత నిషేధిత పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ మహబూబ్‌నగర్ ప్రధాన స్టేడియం నుంచి డైట్ కళాశాల వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కృష్ణ, డీపీఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**-ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : జనవరి 08ప్రజా జ్యోతి**
గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతోకీలకమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా సర్పంచులకు,ఉపసర్పంచులకు,వార్డ్ సభ్యులకు శాలువాలు కప్పిపుష్ప గుచ్ఛాలతో అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషిస్తారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలసంక్షమమే ధ్యేయంగా పనిచేస్తుందని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమిష్టిగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.




## క్రీడల వల్ల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది

గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పదవ బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు జిల్లా కలెక్టర్ సంతోష్ కి స్వాగతించి పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 100 మీటర్ల రన్ ఫైనల్‌తో పాటు తగ్గాపర్ టగ్ ఆఫ్ వార్ క్రీడలను ప్రారంభించారు.క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.తాను తన పాఠశాల దశలోను ఐఏఎస్ శిక్షణ సమయంలోను అనేక క్రీడల్లో పాల్గొన్నానని గుర్తు చేశారు.క్రీడల ద్వారా మనలో ఐక్యత పెరుగుతుందని ఐక్యత ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ముఖ్యంగా పోలీస్ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండడం క్రీడల ద్వారానేసాధ్యమవుతుందని ఇది పోలీస్ శాఖకు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.నిత్యం క్రీడలు లేదా ఇతర శారీరక కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు.ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ఉ2026లో విజయం సాధించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ బహుమతులు ప్రదానం చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ లు నరేందర్ రెడ్డి గారు పాణి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధర్మారావు,నరసింహారాజు,ఆర్.పి.సింగ్,ఆదినారాయణ,శ్రీనివాసులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌వోలు) ఎస్.ఐ.ఆర్‌పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్, ఇంటింటి పరిశీలన, ప్రోజెనీ (సంతతి) సర్వేలను రాబోయే రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని బీఎల్‌వోలకు స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాల్లోని పట్టణ ప్రాంతాల్లో బీఎల్‌వోల పనితీరు 25 శాతం కంటే తక్కువగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్ జాబితా మ్యాపింగ్‌ను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పక్కాగా నిర్వహించాలని సూచించారు. గతంలో నమోదైన ఓటర్లు ప్రస్తుతం కొనసాగుతున్నారా లేదా అనే విషయాన్ని ఇంటింటి పరిశీలన ద్వారా నిర్ధారించి, వారి వివరాలను ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ పనులు రాబోయే రెండు మూడు రోజుల్లో కనీసం 80 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా ప్రోజెనీ సర్వేను కూడా నిర్వహించి 75 శాతం పనిని రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్, ఆర్డీఓ ఈ. నవీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ అధికారి షేక్ జరీనా బేగం, మహ బూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఐ నుంచి ఆర్ఐగా పదోన్నతి

### మహబూబ్‌నగర్ డీఏఆర్‌కు బదిలీపై వచ్చిన అశోక్ కుమార్




**మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఆర్ఎస్ఐ నుంచి రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా పదోన్నతి పొంది, హైదరాబాద్ సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ (సీఏఆర్) హెడ్‌క్వార్టర్స్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ (డీఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీపై వచ్చిన ఆర్ఐ యాడవల్లి అశోక్ కుమార్ గురువారం మహబూబ్‌నగర్ జిల్లాకు హాజరయ్యారు.2018 బ్యాచ్‌కు చెందిన అశోక్ కుమార్, ఎంఉఝడ్ఉ2 సెలక్షన్‌లో ఎంపికై డీఏఆర్‌కు నియమితులయ్యారు. నూతన బాధ్యతలు స్వీకరించే క్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి అశోక్ కుమార్‌కు అభినందనలు తెలియజేసి, జిల్లాలో విధులు సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీసు శాఖ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇంతకుముందు అశోక్ కుమార్ చెల్లాపుర ట్రైనింగ్ సెంటర్‌లో ఆర్ఎస్ఐ అడ్మిన్‌గా, హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్ఎస్ఐ అడ్మిన్‌గా, అలాగే ట్రాఫిక్ పంజాగుట్ట, ట్రాఫిక్ టోలిచౌకి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిన అనుభవం కలిగి ఉన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి
## పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్





**కల్వకుర్తి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** గ్రామంలోని సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తానని మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి తెలిపారు. పారిశుధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాను గ్రామ ప్రజలకు మాట ఇచ్చానని దాన్ని నెరవేర్చేందుకు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టానని అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడటం కోసం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పనులను చేపట్టామని ఇది ప్రజల ఆరోగ్యం, గ్రామ అభివృద్ధికి కీలకమైన పని అని వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కిషోర్, సికిందర్, పర్వత రెడ్డి, సుమంత రాజశేఖర్, డొక్క రంజిత మల్లేష్, స్వాతి బాల్ రాజు, అక్షయ విశ్వేశ్వర్, అనురాధ జంగయ్య, అలివేల జంగమయ్య, కాలనీవాసులు ఉన్నారు.

# ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

## -ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి దినపత్రిక నిబద్ధతను ప్రశంసించిన మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 08 (ప్రజా జ్యోతి)** ప్రజా జ్యోతి దినపత్రిక మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా క్యాలెండర్‌ను రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల గళాన్ని బలంగా వినిపిస్తూ, సామాజిక సమస్యలపై నిరంతరంగా పోరాడుతోందని ప్రశంసించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధి, సంక్షమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై పత్రిక చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రాధాన్యతతో ప్రచురిస్తూ పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మీడియా ప్రజల పక్షన నిలబడి బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి దినపత్రిక ఉమ్మడి జిల్లా ప్రతినిధి సుందర్ చారి, నారాయణపేట జిల్లా ఇన్చార్జి వెంకటేష్, నారాయణపేట జిల్లా ప్రతినిధి ఎండి సోఫీ, ధన్వాడ సహదేవ్, మాగనూరు శ్రీనివాస్, కృష్ణ మహేందర్, దామరగిద్ద సంతోష్ సీనియర్ పాత్రికేయులు,స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యను తీర్చబోతున్న ఎ. వి.టి.కంపెనీ

## స్కూల్లో విద్యార్థులకు లెట్రిన్ ,బాత్రూం లేకపోవడంతో విద్యార్థులు అవస్థ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 08:** పల్లెపాడు గ్రామం మానవపాడు మండలం జోగులాంబ గద్వాల జిల్లా పల్లెపాడు గ్రామంలో యుపిఎస్ ప్రథమికోన్నంత పాఠశాల లో 82 మంది విద్యార్థులు ఉండగా ఆ విద్యార్థులకు బాత్రూం,లెట్రిన్ లేకపోవడంతో అవస్థలు పడటం జరిగింది.అట్టి విషయం తెలుసుకున్న తెలుసుకున్న నూతన గ్రామ సర్పంచ్ గ్రామ పెద్ద లు నూతన సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు బాత్రూం, లెట్ రూమ్స్ లేకపోతే ఎంత ఇబ్బందిగా ఉంటుందో ఆ యొక్క ఇబ్బందులు నేను కూడా బాల్య విద్యాదశలో ఉన్నప్పుడు ఆ ఇబ్బందులు ఎలా ఉంటావో తెలుసు కాబట్టి ఆ సమస్యలు విద్యార్థులకు రాకూడదని ఏ.వి.టి. సి.ఎస్.ఆర్.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఒక ప్రైవేట్ మిర్చి కంపెనీ వారు మా గ్రామానికి వచ్చి ప్రతి సంవత్సరం రైతుల దగ్గరకు వారు వచ్చి మిర్చి కొనడం జరుగుతుంది వారు మిర్చి కొనడమే కాకుండా కొంత కార్పొరేటర్ సొసైటీ తరఫునుంచి గ్రామాల అభివృద్ధి కొరకు కూడా తోడ్పాటు చేయడం జరుగుతుంది.వారు ప్రతి సంవత్సరం గ్రామానికి ఏదో ఒకరకంగా సహాయం చేస్తూఉంటున్నారు.కాబట్టి విద్యార్థుల సమస్య ను వారికి నేను గ్రామ పెద్ద సత్యరెడ్డి చెప్పడంతో ఆ సమస్యను వెంటనే పరిష్కరించడానికి వారు ముందుకు రావడం జరిగింది.గురువారం రోజున గ్రామ సర్పంచ్ రమేష్ ,గ్రామ పెద్ద సత్యారెడ్డి మానవపాడు మండల ఎంఈఓ శివప్రసాద్,స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో గురువారం రోజున స్కూల్లో భూమి పూజ కార్యక్రమం చేసి స్కూల్ చుట్టూ ఆవరణంలో కంప ముల్లకంచెల చెట్లతో ఉండగా జెసిబి ద్వారా పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉప సర్పంచ్,గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ముంబాయిలో చేయూత స్వచ్ఛంద సంస్థ ,నారాయణపేట సమాజ్ సేవ (ముంబాయి) ఆత్మీయ సమ్మేళనం






**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 8 (ప్రజా జ్యోతి)** నారాయణపేట సమాజ్ సేవ ముంబై ధారవి సభ్యులు,నారాయణపేట చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులు చలో క్షత్ర భూమి కార్యక్రమానికి వెళ్లి గురువారం ముంబాయిలోని దారవి అంబేద్కర్ స్కూల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నారాయణపేట నుంచి వెళ్ళిన చేయూత స్వచ్ఛంద సంస్థ సభ్యులను సమాజ్ సేవా ముంబాయి సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా చేయూత స్వచ్ఛంద సంస్థ,ముంబాయి సమాజ్ సేవా సంస్థ సామాన్యంగా పని చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలనువిస్తరించాలని నిర్ణయించారు. సహకరిస్తున్న సమాజ్ సేవా సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సమాజ్ సేవ బొంబాయి సభ్యులు కె నర్సప్ప, ఎల్ఐసి రాజు, చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఏ ఈశ్వరమ్మ, చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి మాధవ్, ఉపాధ్యక్షులు, ప్రవీణ్, సోపి, పి రమేష్ పి రమేష్ ,చిన్ని కృష్ణ, అరవింద్,అర్జున్, మల్లేష్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటిన వైద్యులు

**-ఈనెల 12న,పారిశుద్ధ కార్మికులకు ముగ్గుల పోటీలు**

**-డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్**

**నాగర్ కర్నూల్: జనవరి 08 ప్రజా జ్యోతి** సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణ శుభ్రతతో పాటు పచ్చదనం ఉండేందుకు ఖాళీస్థలంలో మొక్కలను నాటడం జరిగిందని,ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఇబ్బందులు కలగకుండా అన్నివార్డులలో శుభ్రతపట్ల ప్రత్యేక చర్యలు చేపట్టామని,ముఖ్యంగా ఓపి మరియు ఐ.పి విభాగాలలో శుభ్రంగా ఉండేలాచర్యలు చేపట్టడం జరిగిందని,ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పారిశుధ్య సేవలందిస్తున్న కార్మిక సిబ్బందికి ఈ నెల 12న, సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో గెలుపొందిన సిబ్బందికి పారితోషికం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాణి దేవి,నర్సింగ్ అధికారి ఆనంద్,హెల్ప్ డెస్కఇంచార్జ్ యాదగిరి,నాగరాజు, మహేష్,శేఖర్,రాజు,రాజశేఖర్ పాల్గొన్నారు.



## మల్దకల్ మండలంలో గొర్రెలు,మేకలకు అమ్మతల్లి వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**మల్దకల్ జనవరి 08(ప్రజా జ్యోతి డివిజన్):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని మల్దకల్ మరియు కుర్తిరావులచెర్వు గ్రామాలలో గొర్రెలు,మేకలకు "అమ్మతల్లి" వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డా.వినయ్ కుమార్ మాట్లాడుతూ,గొర్రెలలో అమ్మతల్లి వ్యాధి సోకినట్లయితే అధిక జ్వరం రావడం,శరీరంలోని సున్నితమైన భాగాలు మరియు పొదుగు భాగాలలో బొబ్బలు ఏర్పడటం,నోటి నుండి నీరు కారటం,మేత తినకుండా బలహీనపడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.వ్యాధి తీవ్రత ఎక్కువైన సందర్భాలలో మరణాలు కూడా సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ వ్యాధి అంటువ్యాధి కావడంతో ఒక జీవానికి వస్తే మంద మొత్తానికి వ్యాపించే ప్రమాదం ఉందని,చికిత్స కంటే నివారణే ఉత్తమమని సూచించారు.అందువల్ల గొర్రెల కాపారులు ఈ వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుర్తిరావులచెర్వు గ్రామ సర్పంచ్ భగవంత్,పశువైద్య సిబ్బంది యుగేందర్ రెడ్డి(ఎల్ ఎస్ ఎ),రాజేంద్ర(ఎల్ ఎస్ ఎ),రామేశ్వరయ్య(ఓ ఎస్),గొర్రెల కాపారులు,తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 3000 గొర్రెలకు,150 మేకలకు అమ్మతల్లి వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.



## జిల్లా స్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీల్లో కొండాపూర్ గిరిజన గురుకులం ఓవరల్ విజేత




**జనవరి-8 ధన్వాడ (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని గౌండ్ స్కూల్ క్రీడామైదానంలో ఈ నెల 7 నుంచి 8 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాల క్రీడా పోటీల్లో కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచి ఘన విజయం సాధించిందిఈ పోటీల్లో గురుకుల విద్యార్థులు అన్ని క్రీడల్లో ప్రతిభ చాటారు వాలీబాల్ కోకో ఫుట్‌బాల్ కబడ్డీ విభాగాల్లో మొదటి బహుమతులు సాధించి ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శించారుఅథ్లెటిక్స్ విభాగంలో కూడా గురుకుల విద్యార్థులు విశేషంగా రాణించారు లాంగ్ జంప్‌లో అరవింద్ రెండవ బహుమతి సాధించగా 100 మీటర్ల పరుగులో బాలాజీ మొదటి బహుమతి గెలుచుకున్నారు అలాగే షాట్‌పుట్‌లో దినేష్ మొదటి బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారుఈ విజయంతో కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల బాలుర బృందం రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజారాం కోచ్ డా రామ్మోహన్ గౌడ్ తెలిపారువిద్యార్థుల అద్భుత ప్రదర్శన పట్ల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పీఈటీ ఆంజనేయులు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు

# గతంలో ప్రాజెక్టులను పూర్తి చేయలేని బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల పైన మాట్లాడే నైతిక హక్కులు కోల్పోయారు

### మాజీ సర్పంచ్ మేకల నాగరాజు.

**కొల్లాపూర్ జనవరి 8 ప్రజా జ్యోతి**
ప్రాజెక్టుల పేరుతో ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు వ్యవహార యాత్రలో తిరుగుతూరన్న విషయం తెలిసిందే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల పైన అసెంబ్లీలో మాట్లాడే దమ్ము లేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు పారిపోయారని విమర్శించారు. కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న మాజీ సర్పంచ్ మేకల నాగరాజు నివాసంలో ఫ్రంట్ మీడియా ప్రజా జ్యోతి రిపోర్టర్ గోవిందు తో ఇంటర్వ్యూలో మాట్లాడిన మాజీ సర్పంచ్ మేకల నాగరాజు. పాలమూరు రంగారెడ్డి కట్ట దగ్గర కూర్చొని ప్రాజెక్టులను పూర్తి చేయాలని గప్పాలు పలికిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల పైన ఉత్త మాటలు మాట్లాడడం సరికాదని టిఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. గతంలో మీ ప్రభుత్వ హాయములో కేసీఆర్ ఎందుకు ప్రాజెక్టు పూర్తి చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల ప్రాజెక్టుల తర్వాత ప్రారంభించిన కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని మీ నాయకుడు కేసీఆర్ను అడగండి ఆయన చెప్తారు మీకు.పాలమూరు రంగారెడ్డి ఎందుకు పూర్తి చేయలేదని ఆ పార్టీ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ ను ప్రశ్నించకుండా ప్రాజెక్టుల దగ్గరికి వచ్చి చూసి మాట్లాడడం కాదు మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ పార్టీని బదనం చేయడం సరికాదు, మీరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో సాగవు 27 వేల కోట్లతో 90% పనులను పూర్తి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఆయములో ప్రాజెక్టులను పూర్తి చేస్తారా ఎందుకు చేయలేదు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీర్ణించుకోలేకపోతున్నారు అనంతరం మీరు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు మళ్లీ ఇప్పుడు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తాము అనే మాటలు మాట్లాడడం సరికాదు గతంలో మీరు చేసిన ప్రభుత్వ పరిపాలన మేము ఇప్పుడు చేస్తున్న ప్రభుత్వ పరిపాలన తెలంగాణలో రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీమంత్రి హరీష్ రావు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేసే పద్ధతులు మార్చుకోండి, జరిగిన స్థానిక సర్పంచ్ ఎలక్షన్ లో గ్రామాలలో ప్రజలు మీకు కర్రు కాల్చి వాత ఎలా పెట్టారో మళ్లీ ఇప్పుడు జరగబోతున్న మునిసిపల్ ఎలక్షన్లో ప్రజలు కర్ర కాల్చి వాత పెడతారని గుర్తుపెట్టుకోండి టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టి మాటలు మాట్లాడడం కాదు. అనంతరం అసెంబ్లీలో స్పీకరు మైకు ఇవ్వలేదని మాట్లాడారు కానీ అక్కడ జరిగింది వేరు మీరు చెప్పేది ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు మీరు చేసే తప్పుడు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. గతంలో మీ ప్రభుత్వ హయములో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్లో ఇస్తామని మోసం చేసింది దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తా అని చెప్పి ప్రజలను మోసం చేశారు తెలంగాణ ప్రజలను మళ్ళీ మోసం చెయ్యాలని చూస్తే ప్రజాపాలన ప్రభుత్వములో ప్రజలు మీ చరిత్రలకు చలమ గీతాలు పాడుతారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఒక దానికి ఒకటి నెరవేర్చుకుంటూ ప్రభుత్వము ముందుకెళుతుందని మాట్లాడారు.



## మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు చేపట్టండి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 08( ప్రజా జ్యోతి)**
మిషన్ భగీరథ వాటర్ పైపు లైన్ కోటకొండకు వస్తున్న క్రమంలో పెద్దచెరువు వద్ద నీరు లీక్ అవుతుంది. వెంటనే రిపేర్ చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఏఈకి విజ్ఞప్తి చేశారు కోటకొండ వార్డు మెంబర్ పి రఫీ ప్రస్తుతం మూడు రోజులుగా వాటర్ రావడం లేదు కనుక ఈ టైమ్ లోనే చేయగలరు. అలాగే గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తగా ఏర్పాట్లు కూడా చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు, సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు

## కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్స్

### -అభినందించిన ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్



**నాగర్ కర్నూల్: జనవరి 08 ప్రజా జ్యోతి**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి తోటిపోలీస్ సిబ్బంది2,43,000 రూపాయల ఆర్థిక సాహాయాన్ని అందించారు.నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు పిసి 1092గత నెల 19న,అర్ధరాత్రి నేషనల్ హైవే 167 పైన ఆదిరాల గేటు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ ఆంజనేయులు అక్కడికక్కడే మృతిచేందాడు. అంజనేయులు కుటుంబానికి 2,43,000 ఆర్థిక సహాయాన్ని జిల్లా పోలీసులు తరపున అతని తల్లి పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ప్రతి మూడు నెలలకు ఒకసారి 5000 ఇంట్రెస్ట్ వచ్చే విధంగా ఫిక్స్ డిపాజిట్ చేశారు.కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి అండగా నిలిచిన తోటి సిబ్బందిని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ అభినందించారు.ఆంజనేయులు తల్లి మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,మీ రాక కోసం ఇంట్లో కుటుంబం వేచి చూస్తుందని గుర్తుంచుకొని వాహనాన్ని జాగ్రత్తగా నడపాలని,యజమానిలేని లోటు కుటుంబానికి ఆ తీర్చలేరనిదని అన్నారు.

### ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్లు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)జనవరి 08:**
జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామంలో నూతన సర్పంచ్ బుజ్జన్న. అలంపూర్ నియోజకవర్గ మానవపాడు మండలం పల్లెపాడు గ్రామంలో సర్పంచ్ రమేష్ గ్రామ పెద్ద సత్యరెడ్డి గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి 2026వ సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఆయా గ్రామ సర్పంచులు అనంతరం వారు మాట్లాడుతూ..ప్రజా జ్యోతి దినపత్రిక ద్వారా మీరు రాస్తున్న ప్రతి సమస్యను ప్రభుత్వానికి చేరే విధంగా మరియు ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా రాస్తూ ముందు కొనసాగాలని కోరుకుంటున్నాము అని మాట్లాడడం జరిగింది.



# డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## కోస్గి సీఐ సైదులు,మద్దూరు ఎస్సై విజయ్ కుమార్

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి08:**
నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో,క్యాబ్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్,ఏఎంవీఐ దీప్తి,కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు పాల్గొని డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ వాహనాల్లో నిర్ణయించిన పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని స్పష్టం చేశారు.ముఖ్యంగా గూడ్స్ వాహనాల్లో ఓవర్‌లోడింగ్ చేసి ప్రయాణించడం చట్టవిరుద్ధమని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక విలువైన ప్రాణాలు కోల్పోతున్నామని పేర్కొంటూ,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.వేగ నియంత్రణ పాటించకపోవడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని,ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ముఖ్యంగా ఆటో,క్యాబ్ డ్రైవర్లు ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతతో వాహనాలు నడపాలని





సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో మద్దూర్ పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల సాధన పిఆర్‌టియుతోనే సాధ్యం

## కృష్ణ మండలం విద్యాధికారి నిజమోద్దీన్
## పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి

**కృష్ణ జనవరి 8/(ప్రజాజ్యోతి)**
ఈ రోజు పి అర్ టి యు టి ఎస్ 2026 డైరీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాల నందు మండల విద్యాధికారి నిజాముద్దీన్,గుడేబల్లూరు కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు గణేష్ సింగ్ డైరీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పి అర్ టి యు సంఘం అతిపెద్ద సంఘమని,అదేవిధంగా పిఆర్టియు నాయకులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం కృషి చేస్తూ పరిరక్షస్తున్నారని కొనియాడారు. అనంతరం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేటజిల్లా అధ్యక్షులు వై జనార్ధనరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు సంబంధించి పరిష్కరించబడ్డ ప్రతి సమస్య కూడా పి ఆర్ టి యు తోనే సాధ్యమైంది అన్నారు. అత్యంత ప్రాధాన్య అంశం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానము రద్దు కొరకు పి ఆర్ టి యు ఉద్యమ బాట పట్టి పరిష్కారం కోసం ప్రయత్నం




చేస్తుందని, త్వరలోనే సమస్యల సాధన కోసం రాష్ట్ర సంఘంపై జిల్లా శాఖ ఒత్తిడి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు దండు శేఖర్ ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ అజయ్ కుమార్ ఉపాధ్యాయులు కార్యవర్గ సభ్యులు కురుమయ్య శ్రీనివాసు రమేష్ తిమ్మప్ప మాధవి హేమ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు..

# ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తలు తీసుకోవాలి

## విద్యుత్‌శాఖ జిల్లా ఎస్ఇ నవీన్ కుమార్

**నర్వ జనవరి 8 ప్రజా జ్యోతి**
ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు చేపట్టాలని నారాయణపేట జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్ కుమార్ అన్నారు, గురువారం నర్వ మండల కేంద్రంలోని జరిగినప్రజాపోలన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు ప్రధాన వీధుల పొడవున ఉన్న విద్యుత్తు లైనులను పరిశీలించారు, విద్యుత్ సమస్యలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ఉన్నటువంటి ఏడు మీటర్ల పాత స్తంభాలకు ఉన్నటువంటి లెవెన్ కె.వి ఎల్ టి లైన్ వైర్లు ఉన్నందున ఉన్నందున ఆ లైన్ పొడవు నా తరచూ కరెంటు అంతరాయం జరుగుతూ ప్రమాదాలకు నిలయంగా ఉందని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పంచాయితీ అధికారులు సర్పంచ్ హనుమంత రెడ్డి ఉప సర్పంచ్ దండు అజయ్, పంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డిలతోపాటు పాలకవర్గం అధికారులు పర్యవేక్షంచారు, క్షత్రస్థాయిలో పరిశీలన చేసిన ఎస్సీ నవీన్ కుమార్ తక్షణమే స్పందించి ఈ లైన్ మొత్తం పాత తాంబాలని తీసేసి కొత్తవి 9 మీటర్ల స్తంభాలను వేసి 11 కెవి ఎల్ టి లైన్ వేరువేరుగా ఇవ్వాలని ఏ ఈ రాజేందర్ కు ఆదేశించారు, అదేవిధంగా ఎంపీడీవో ఆఫీస్ నుండి సబ్ స్టేషన్ వరకు ఉన్నటువంటి లైన్ కూడా పెద్ద స్తంభాలతో సపరేటు లైన్ ఇవ్వాలని ఆదేశించారు, ప్రధాన రోడ్ల మలుపుల వద్ద లైన్ క్రాసింగ్లను తీసేసి సపరేట్గా లైన్ ఇవ్వాలని ఆదేశించారు, బడ్జెట్ విడుదల చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఎల్ఐ కిరణ్ కుమార్, ఎల్ ఎం వెంకటేష్, ఏ ఎల్ ఎం వెంకటేష్, రిటైర్డ్ యల్ ఐ సురేందర్, సిబ్బంది మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ ఎన్నికలపై బీజేపీ కార్యకర్తల సన్నాహక సమావేశం

## -మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల్లో జెండా ఎగరవేయడం కాయం

## -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 08 (ప్రజా జ్యోతి):**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే దిశగా పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై పనిచేయాలని కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య దిశ నిర్దేశం చేశారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఏఆర్ యం ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ మఖ్తల్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హాజరై కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. రాబోయే మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి, ఉపాధ్యక్షులు కర్ని స్వామి జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, దేవరెంటి నరసింహారెడ్డి, బాల్చేడ్ మల్లికార్జున్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, ఈసరి నాగప్ప, బుగ్గన, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, కురువ లింగం, టప్ప అశోక్, బీజేవైఎం నాయకులు మహేష్ సాగర్,మంజునాథ్,పూల శీను బీజేవైఎం మండల అధ్యక్షులు పీకే నరసింహ,రాజా గౌడ్,అంజనేయులు,ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోనె సల్మాన్ రాజుకు చైర్మన్ పదవి ఇవ్వాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 08:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పాస్టర్ అసోసియేషన్ నుండి వారు డిమాండ్ కోరుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో క్రిస్టియన్ కు సంబంధించినటువంటి సమస్యలు సీఎం రేవంత్ రెడ్డికి ప్రస్తావించే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు నరేందర్ రెడ్డి అన్నారు.కాగా క్రిస్టియన్ వర్గానికి చెందిన గోనె సల్మాన్ రాజుకు ప్రభుత్వ నామిటెడ్ చైర్మన్ పోస్ట్ అదేవిధంగా వైయస్ ఛైర్మెన్ డైరెక్టర్లు తదితర పదవులలో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు.గోనే సల్మాన్ రాజ్ 1983 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నేడు వివిధ హెూదాలో పని చేశారని కోరారు అన్ని అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్టియన్ సంస్థలు గోనె సల్మాన్ రాజుకు చైర్మన్ పదవులు ఇవ్వాలని త్వరలో లక్ష మంది క్రైస్తవులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని కోరారు.ఈ కార్యక్రమంలో ఇమ్మానియేల్,శాంసన్, ఏడిపిఏ సభ్యులు రెవరెండ్ ఇస్రాయెల్, రెవెరెంట్స్ ఏ.రవి, దానియేలు,లక్ష్మన్న, ప్రసాద్,జయన్న తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం- ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి,జనవరి 8 (ప్రజా జ్యోతి):**
ఆకలితో ఉన్నవారికి అన్న ప్రసాదం పంపిణీ చేయడం గొప్ప విషయం అని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త జూలూరు రమేష్ బాబు కుమారుడు జూలూరు రోహిత్ జన్మదినం సందర్భంగా అన్నప్రసాద పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఎల్లప్పుడు అగ్రస్థానంలో ఉంటుందన్నారు. బస్టాండుకు వచ్చి పోయే ప్రయాణికుల ఆకలి తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో మేలు చేస్తుందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. 350 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీదర్ మాట్లాడుతూ రాబోయే రోజులు మరిన్ని సామాజిక సేవలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, మాజీ కోశాధికారి గోవిందు శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దారమని గణేష్, మేకల శ్రీనివాస్, శివ జగదీశ్వర్, మాచిపెద్దిఅశోక్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మారుమూల గ్రామానికి గ్రంథాలయాల సేవలు అందేలా కృషి!

**- సమస్యల్ని అధిగమించేలా టీ జీ పి ఎస్ సి జాబ్ సోర్సింగ్ విధానంలో సిబ్బందిని నియమిస్తాము.**

**-అవసరమైన చోట శాశ్వత భవనాలు నిర్మిస్తాం.**

**- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నాము.**

**- సంగారెడ్డి జిల్లా గ్రంథలయాల సంస్థ చైర్మన్ జి. అంజయ్య**




**మునిపల్లి జనవరి 8 (ప్రజాజ్యోతి):-**
సంగారెడ్డి జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామాల్లో గ్రంథలయ సేవలు ప్రజలకు అందించేలా తీవ్ర కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. గురువారం రోజున ఆయన "ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ ప్రజా జ్యోతి అడిగిన పలు గ్రంధాలయ సంస్థలు అందిస్తున్న సేవలు పై ఆయన స్పందించారు.రాయికోడ్ మండల కేంద్రంలో రూ. కోటి యాభై లక్షలతో గ్రంథలయ నూతన భవన నిర్మాణానికి మంజూరు ఇవ్వటం జరిగిందన్నారు. జోగిపేట గ్రంధాలయానికి రూ. 60 లక్షలు జిల్లాలోని ఉన్నత పాఠశాలలైన అల్లూరు, కుప్పనగర్ , కోత్లూర్ ముత్తంగి ,రెసిడెన్షియల్ స్కూలు ఖాదిరాబాద్, ఉత్తర్ పల్లి ,కంది ,హత్నూర తదితర పాఠశాలలకు గ్రంధాలయాల ఏర్పాటుకు అనుమతించడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీలైన మార్వెల్లి, నాగులపల్లి, ఓన్నపురంలో గల పాలిటెక్నిక్ కళాశాల బస్వాపూర్, మాదారము పోతిరెడ్డిపల్లి, శివం హెూమ్స్ కాలనీ కంది, ఉత్తర్ పల్లి కొత్తపూర్ కర్చల్ నాగ్వార్ సంగీతం ఆర్సిపురం ఎం జె పి టి బి సి వెల్ఫేర్ జూనియర్ కళాశాల ముత్తంగి పబ్లిక్ రేడింగ్ రూములను ఏర్పాటు చేసినట్లు వివరించారు. టి.డి.పి ప్రభుత్వంలో యన్ టి ఆర్ పీరియడ్లో గత కొన్ని సంవత్సరాల నుండి గ్రంథలయ స్కూల్లో ఉద్యోగాలు సిబ్బందిని భర్తీ చేయడం లేదు వచ్చే నోటిఫికేషన్ టి జీ పి ఎస్ సి జాబ్ సోర్సింగ్ విధానాల కింద జిల్లాలోని అన్ని గ్రంథలయాల్లో పారదర్శకత గ్రంధాలయ సేవలు ప్రజలకు విజ్ఞానాన్ని అందించే వ్యూహ ప్రణాళిక చేస్తున్నట్లు స్పష్టం చేశారు . లైబ్రరీ సైన్స్ కోర్సు చదివిన విద్యార్థులు చాలామంది ఉన్నారు. వారంతా నిరుద్యోగులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ "రియాజు దృష్టికి కూడా గ్రంధాలయాల సమస్యలు పై భర్తీల పై వారి దృష్టికి తీసుకోవటం జరిగిందన్నారు . గ్రంథలయాల్లో విద్యుత్ మౌలిక సౌకర్యాలు భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు . గ్రంధాలయాలు ప్రజలకు ,విద్యార్థులకు, ఉద్యోగస్తులకు అందరికీ కూడా విజ్ఞానాన్ని అందించే కేంద్రాలు అని కోట్ల రూపాయలతో అందిస్తున్న గ్రంథలయ సేవలను అందించడానికి ప్రభుత్వ పరంగా కట్టుబడి ఉన్నాము. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పైనుంచి దినపత్రికలు మాసపత్రికలు , మ్యాగిజీన్లు తదితర ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో యువత ఉద్యోగాలు సాధించడానికి కాంపిటీటివ్ పుస్తకాలు గ్రంధాలయాలు యువకులకు ఎంతో తోడ్పాటు అందిస్తాయని ఆకాంక్షంచారు.



# ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథరిటీ సెక్రటరీ శ్రీదేవి**







**నాగర్ కర్నూల్: జనవరి 08 ప్రజా జ్యోతి**
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలోగురువారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ ఆదేశాల మేరకు మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల లో రోడ్డు సురక్ష అభియాన్ కార్యక్రమమాన్నినిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెక్రెటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథరిటీ ఏ.శ్రీదేవి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన కనీస అవగాహన కలిగి ఉండాలని,ప్రతి ఒక్కరు రోడ్డు నియమ నిబంధనలుపాటిస్తూ సురక్షత ప్రయాణంచేయాలని అన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నియమాలను,సిగ్నల్ సూచనలను పాటించాలని, జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలి అని అన్నారు. రోడ్డు నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా నివారించవచ్చని, విద్యార్థులందరూ రోడ్డుపై వెళ్లేటప్పుడు రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని,ఇతరులకు తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి రోడ్ సేఫ్టీ ర్యాలీని నిర్వహించి రోడ్ సేఫ్టీ కి సంబంధించిన స్లోగన్లు విద్యార్థులతో చెప్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏ.శ్రీదేవి సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథరిటీ శ్రీదేవి,ఆర్ టి ఓ అధికారులు,పోలీస్ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు,ఆర్టీసీ మేనేజర్ లతో రోడ్డు భద్రత గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు రోడ్డు భద్రత విషయాలు వివరించాలని,అదేవిధంగా హెల్మెట్ లేని వారికి పెట్రోలు పోయకుండా చూసే విధంగా పెట్రోల్ బంక్‌యాజమాన్యనికి సూచించి వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని,రోడ్డుప్రమాదాల బారిన పడకుండా వాహనదారులుసురక్షతంగా ప్రయాణించేలా వారికి అవగాహన కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఓ చిన్న బాలు,రాజశేఖర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్,మనోజ్ కుమార్ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్,నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్, డిపో మేనేజర్ యాదయ్య పాల్గొన్నారు.




# జిల్లాను రద్దు చేస్తే ప్రజా ఉద్యమం తప్పదు

## గోపాల్ యాదవ్ నారాయణపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు.



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 08 (ప్రజా జ్యోతి)**
ఎన్నో ప్రజా ఉద్యమాలతో ఎంతోమంది ఉద్యమించి సాధించుకున్నటువంటి నారాయణపేట జిల్లాను రద్దు చేసే ఏచనలో ఉన్నట్లు ప్రజలు ఆందోళనలో ఉన్నారు అదే గనుక జరిగితే ప్రభుత్వంపై మరోసారి పోరాటానికి తమ ముందుంటామని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ చిన్న జిల్లాల ఏర్పాటు పరిపాలన సౌలభ్యం కొరకు పనికొస్తాయని ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఈ జిల్లాను ఈ ప్రభుత్వం రద్దు చేయకూడదు అన్నారు నారాయణపేట రాష్ట్రంలోని రెండో మున్సిపాలిటీ గాను అన్ని వర్ణాల అన్ని వర్గాల ప్రజలు జిల్లా కేంద్రంలో ఉంటున్నారు వ్యాపార రంగంలో గానీ ఇతర అవసరాల్లో గాని నారాయణపేట జిల్లా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరం ఈ ప్రాంతంలో రాజకీయంగా ఆర్థికంగా వెనుకబాటు గురైనటువంటి నారాయణపేటను జిల్లా కేంద్రం రద్దు చేయకుండా కొనసాగించి అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ముఖ్యమంత్రి గారు తాను ఇచ్చిన మాట ప్రకారం నారాయణపేట కొడంగల్ రెండు కలల అన్న మాటను నిలబెట్టుకొని పెట్టుబడులు కూడా నారాయణపేట జిల్లాలో పెట్టించి నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంలో గుణంగా త్వరగా తిన పూర్తిచేసి జిల్లాను శశశ్యామలం చేస్తే ఈ జిల్లా ప్రజలు పార్టీలకు అతీతంగా ఆయన వెంబడి నడుస్తారు అటువంటిది జిల్లా రద్దు చేస్తారన్న ప్రకటనతో జనాల్లో తీవ్ర ఆందోళన మొదలైంది నారాయణపేట జిల్లా రద్దు అనేది ఒక అబద్ధపు ప్రచారమని స్థానిక ప్రజా ప్రతినిధులు గాని ఉన్నత అధికారులు గానీ తెలియజేయాల్సిన అవసరం ఉన్నది కాబట్టి తెలుగుదేశం పార్టీగా ఆనాడు నారాయణపేట జిల్లా నుంచి ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు బడుగు బలహీనవర్గాల నాయకుడు వాకిటి శ్రీహరి గారు మంత్రిగా ఉన్నారు అటువంటి జిల్లా కేంద్రంలో రద్దు చేయడం తగదన్నారు అన్న నందమూరి తారక రామారావు గారు తాలుకాలనుంచి మండల వ్యవస్థను సృష్టించి మండల కేంద్రాల్లో పరిపాలన జరిగేట్టు వ్యవస్థల ఏర్పాటు చేశారు తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందాయి ఇప్పుడు కూడా చిన్న జిల్లాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ ప్రజల సౌలభ్యం కొరకు ఎప్పుడు కొట్లాడుతూ ఉంటుందని తెలిపారు

# రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు

**-ఎలాంటి కొరత లేదు**

**- జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్**

**- మహామదాబాద్ మండలంలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ**

**మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
రైతుల సంక్షమమే ప్రభుత్వ ప్రధాన ధేయమని, జిల్లాలో యూరియా ఎరువుల కొరత ఏమాత్రం లేదని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ స్పష్టం చేశారు. గురువారం మహామదాబాద్ మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో అవసరానికి తగినంత యూరియా ఎరువుల నిల్వలు ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటివరకు 32,371 మంది రైతులు 98,534 సంచుల ఎరువులను బుక్ చేసుకున్నారని తెలిపారు. వాటిలో 94,057 సంచుల యూరియాను రైతులు ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేశారని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో మరో 11,300 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. రైతులు ఎరువుల కొనుగోలులో గందరగోళానికి లోనుకాకుండా ప్రభుత్వం సూచించిన విధానాల ప్రకారం ఫర్టిలైజర్ యాప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. అవసరమైన సమయంలో సరిపడా ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందన్నారు.
ఈ కార్యక్రమంలో మహామదాబాద్ మండల వ్యవసాయ అధికారి నరేందర్ పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- జడ్చర్లలో ఎస్.ఐ.ఆర్ అమలుపై సమీక్ష , వెనుకంజలో ఉన్న పోలింగ్ కేంద్రాలపై ఆగ్రహం

**మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై గురువారం బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బీఎల్ఓ సూపర్వైజర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా ఎస్.ఐ.ఆర్ అమలును పరిశీలించిన ఆయన, పనితీరులో వెనుకంజలో ఉన్న బీఎల్ఓ సూపర్వైజర్లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ అమలులో తప్పనిసరిగా స్పష్టమైన ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జడ్చర్ల అర్బన్ సెగ్మెంట్ ఎస్.ఐ.ఆర్ అమలులో వెనుకంజలో ఉందని పేర్కొంటూ, ఈ పరిస్థితిలో తక్షణమే మార్పు తేవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్‌ఓలతో మ్యాపింగ్‌ను పక్కాగా నిర్వహించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా నిశిత పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా సమన్వయంతో పని



చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తహశీల్దార్ నర్సింహ రావు, సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



# హిందూపూర్ గ్రామానికి క్రికెట్ కిట్ పంపిణీ



**కృష్ణ జనవరి 8 / (ప్రజాజ్యోతి)**
హిందూపూర్ గ్రామ యువత క్రీడా రంగంలో మరింత ముందుకు సాగాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు గౌరవ డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్,చేతుల మీదుగా క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం హిందూపూర్ గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ, క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేయడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.
క్రికెట్ కిట్లు అందుకున్న గ్రామ యువకులు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం తమకు మరింత ఉత్సాహం నింపిందని, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ - ముస్లింల ఐక్యత వర్ధిల్లాలి...!

**ఛత్రపతి శివాజీ విగ్రహ పేరుతో రాజకీయం చేయడం తగదు.**
**ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఎలాంటి అభ్యంతరం లేదు**
**కల్వకుర్తి ముస్లీం జేఏసీ**

**కల్వకుర్తి, జనవరి 8 (ప్రజా జ్యోతి)**
మున్సిపాలిటీ ఎన్నికల వేళ కొంతమంది మతోన్మాద రాజకీయ నాయకులు స్వాతంత్ర్య సమరయోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ పేరుతో రాజకీయం చేయడం తగదని కల్వకుర్తి ముస్లీం జేఏసీ నాయకులు సయ్యద్ మసూద్,అబ్దుల్ సత్తార్, పప్పు,రేష్మబేగం,లు హెచ్చరించారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటు స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లీం జేఏసీ నాయకులు మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రఘుపతిపేట చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు శివాజీ విగ్రహం చుట్టూ చిరు వ్యాపారస్తులకు కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.కల్వకుర్తి మున్సిపాలిటీలో హిందూ ముస్లీంలు కలిసిమెలిసి ఉండడం జీర్ణించుకోలేక కొంతమంది మతోన్మాద రాజకీయ నాయకులు కుల మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోమని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఛత్రపతి శివాజీ సైన్యాధ్యక్షుడు ఓ ముస్లీం సామాజిక వర్గానికి చెందిన వాడనే విషయాన్ని మతోన్మాద రాజకీయ నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు.ఛత్రపతి



శివాజీ చరిత్ర తెలియక కొంతమంది మతోన్మాదులు కుల మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడపాలని చేస్తున్న ప్రయత్నాలను కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు తిప్పి కొడతారనే విషయాన్ని గ్రహించాలని అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రఘుపతిపేట చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రారంభోత్సవానికి తాము స్వచ్ఛందంగా విచ్చేస్తామని ఈ సందర్భంగా కల్వకుర్తి ముస్లీం జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో మస్జిద్ మత గురువు వకీల్ మౌలానా, ముస్లీం జేఏసీ నాయకులు జనతా ఖాదర్,సలాం,కరోనా ఖాదర్,జహీర్,ఏజాస్ ఖాన్, ఖయ్యూం,షారుక్,ఇమ్రాన్,అబుబాకర్,యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ స్తంభాల వైర్ల ఏర్పాటు



**కొల్లాపూర్ జనవరి 8 ప్రజా జ్యోతి**
మునిసిపల్ పట్టణం11వ వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న పనులను నూతనంగా విద్యుత్ స్తంభాలు,వైరింగ్ విద్యుత్ సిబ్బందిచే ఏర్పాటు చేయిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోరెల్లి మహేష్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షమమే పరమావధిగా పనిచేస్తుందని, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఎన్నో పథకాలను అమలు చేస్తుందని అర్హులైన ప్రజలందరూ సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని బోరెల్లి మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ నాయకులు,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిర ఆదాయం

- జిల్లా సహకార అధికారి శ్రీ కృష్ణ
- గార్లపాడులో అవగాహన కార్యక్రమం
- డ్రిప్‌కు 90% సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు పూర్తి రాయితీ

**మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో గార్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఆయిల్ పామ్ సాగుపై కోయిలకొండ మండల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ కృష్ణ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా మంచి ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో ప్రభుత్వం డ్రిప్ పద్ధతికి సంబంధించి 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పద్ధతిపై 100 శాతం సబ్సిడీ అందిస్తారని వివరించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.4,200 చొప్పున అంతర పంటలు మరియు ఎరువుల నిమిత్తం ఆర్థిక



సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలపై కూడా ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆడిట్ అధికారి కె. టైటస్ పాల్, ఉద్యానవన అధికారి స్వప్న, వ్యవసాయ అధికారులు యామరెడ్డి, వీరభద్రయ్య, ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ బాలరాజ్, కోయిలకొండ సర్పంచ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 13నగోదాదేవి కల్యాణోత్సవం

**నాగర్ కర్నూల్ :08 జనవరి ప్రజా జ్యోతి**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో గల శ్రీ పబ్బతి అంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న,కుడారై ప్రసాద ఉత్సవం,13న,గోదాదేవి రంగనాయక స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమం ఆలయ ఆవరణలో వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమాలలో పాల్గొనేవారు గోదాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు ఆలయ పూజారిని నేరుగా లేదా 9441740951 సెల్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కలెక్టర్ ఎమ్మెల్యేలకు వినతి

## కలెక్టర్ ఎమ్మెల్యేను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ నూతన జిల్లా కార్యవర్గం





**నాగర్ కర్నూల్ జనవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన జిల్లా కార్యవర్గం గురువారం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి ని కలిశారు. ఇటీవల జరిగిన జిల్లా టీ డబ్ల్యూ జె ఎఫ్ మహాసభలలో నూతన అధ్యక్షలుగాఏ.పరిపూర్ణం,ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటస్వామి కోశాధికారిగా బాదం పరమేశ్వరులు ఎంపికైనట్లు వారి దృష్టికితీసుకెళ్లారు.నూతన జిల్లా కార్యవర్గం వారి దృష్టికి మీడియా సమస్యలను తీసుకెళ్లారు. దశబ్దాలుగా మీడియాలో పనిచేస్తూ వేతనం లేకుండా పనిచేస్తున్న అనేకమంది విలేకరులు కనీసం ఇంటి స్థలానికి కూడా నోచుకోవడం లేదని ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు లో భాగంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.ఆర్థిక భారంతో చితికి పోతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బిపి షుగర్ తో పాటు గుండె సమస్యలు కాలేయం కిడ్నీ వంటి వ్యాధులకు గురవుతున్న వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎలాంటి షరతులు లేకుండా ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.వార్త సేకరణ క్రమంలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిపోర్టర్లకు భద్రత కల్పించాలని కోరారు. ప్రధానంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయం కోసం పాత కలెక్టరేట్ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఒక భవనాన్ని టి డబ్ల్యూ జే ఎఫ్ కి కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు.ఈ సందర్భంగా వారు స్పందిస్తూ మీ సమస్యలనుసాధ్యాసాధ్యాలను పరిశీలించి మా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని జర్నలిస్టుల సంఘం జిల్లా కార్యాలయానికి భవనానికి ఏర్పాటు చేస్తామని హెల్త్ కార్డులు విద్య తదితర వాటిపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రజలను చైతన్యం చేసేలా వార్తలురాయాలి,జర్నలిస్టులు మారుతున్న కాలానికి అనుగుణంగా సామాజిక ఆర్థిక కోణంలో వార్తలు రాసి ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా. పత్రికలు ప్రత్యేక కథనాలు రాయాలని ఆయన స్పష్టం చేశారు . రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తున్నాయని వీటిపై ప్రజలకు అవగాహన కలిగేలా కథనాలు రాయాలని కోరారు. ఇందిరమ్మ కోరారుఇండ్లు సన్న బియ్యం రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా సన్నాలకు బోనస్ తోపాటు 200 యూనిట్ల విద్యుత్తు ఉచితం 500 కే గ్యాస్ అందిస్తున్నామన్నారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి రెండేళ్ల కాలంలో 1000 కోట్లు బడ్జెట్ తో అభివృద్ధి చేశామని పత్రికలు ఈ విషయాలలో కథనాలు రాసి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.

# డీజీపీ చేతుల మీదుగా సైబర్ వారియర్ కానిస్టేబుళ్లకు ప్రశంసలు

## – రాష్ట్రస్థాయి గుర్తింపు అనంతరం జిల్లా ఎస్పీ జానకిను మర్యాదపూర్వకంగా కలిసిన కానిస్టేబుళ్లు

**మహబూబ్‌నగర్ జనవరి 08 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సైబర్ నేరాల నియంత్రణ, సైబర్ అవగాహన కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మహబూబ్‌నగర్ జిల్లా సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుళ్లకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు.రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకున్న అనంతరం గురువారం సంబంధిత సైబర్ వారియర్ కానిస్టేబుళు జిల్లా ఎస్పీ డి.జానకి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి వారికి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా సైబర్ నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షంచారు.డీజీపీ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న సైబర్ వారియర్ కానిస్టేబుళ్ల వివరాలు :

ఎం. మధు గౌడ్ (పీసీ‌ఉ2216), మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్; వికాస్ రెడ్డి (పీసీఉ118), మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్; శ్రీనివాసులు (పీసీఉ2230), దేవరకద్ర పోలీస్ స్టేషన్. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ పాల్గొన్నారు. సైబర్ నేరాల నియంత్రణలో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల కృషికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడంపై జిల్లా పోలీసు శాఖ హర్షం వ్యక్తం చేసింది.



# ఒక క్షణం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిండు ప్రాణం బలి



**–కుటుంబాలకు తీవ్ర విషాదం**

**– ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు.**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 08 (ప్రజా జ్యోతి)**

గురువారం తెలంగాణ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు గారు ఆన్ రోడ్ సురక్ష అభియాన్ స్పెషల్ క్యాంపెయిన్ పై ర్యాలీ జిల్లా కోర్ట్ నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక క్షణం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిండు ప్రాణం బలి అవుతుందన్నారు. రోడ్డు నియమాలు మీ ప్రాణాలు కుటుంబాల భవిష్యత్తుని కాపాడేందుకు రూపొందించారని గుర్తు చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనల ప్రసంగం నియమాలు స్వేచ్ఛను పరిమితం చేయవని, ప్రాణాలను కాపాడతాయని నొక్కి చెప్పాలి, సిగ్నల్‌లను పాటించడం, వేగ పరిమితులు మరియు హెల్మెట్‌లు/సీట్‌బెల్ట్‌లు ధరించడం వంటి ముఖ్య అంశాలను హైలైట్ చేయాలి, అదే సమయంలో ఫోన్లు, మద్యం తాగి వాహనాలు నడపడం మరియు ఆకస్మిక విన్యాసాలు వంటి అంతరాయాలను నివారించాలి, చివరికి క్రమశిక్షణ మరియు అవగాహన ద్వారా డ్రైవర్లు, ప్రయాణీకులు మరియు పాదచారులకు సురక్షతమైన రోడ్లను సృష్టించాలి, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథరిటీ రూపొందించిన ప్రమాణ పత్రాన్ని చదివి విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.ప్రభాకర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, ట్రాఫిక్ ఏస్.ఐ కృష్ణ చైతన్య, సీనియర్ మరియు జూనియర్ అడ్వకేట్స్ మరియు న్యాయశాఖ సిబ్బంది, శ్రీ సాయి స్కూల్, లిటిల్ స్టార్స్ స్కూల్, రవితేజ స్కూల్ విద్యార్థులు మరియు స్కూల్స్ ఉపాధ్యాయలు, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాలలో గ్రామ పంచాయితీని బలోపేతం చేయాలి.

## టిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య

**కొల్లాపూర్ జనవరి 8 ప్రజా జ్యోతి**

గ్రామాలలో గ్రామపంచాయతీకి సర్పంచులు పట్టుకొమ్మలు భారతదేశానికి పట్టుకొమ్మలు గ్రామపంచాయతీలు సర్వరాజ్యం నెలకొనాలంటే స్థానిక ప్రజలు తప్పనిసరి పంచాయతీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్యము సమానత్వంగా ఉండాలి కానీ గ్రామంలో మరికొన్ని సంస్థలు కొనసాగించడం వల్ల గ్రామంలో సర్పంచ్ ఆ వ్యవస్థకు సంబంధించిన ప్రధాన లక్షణాలు గ్రామాలలో నెరవేరడం లేదు ఈ సమంతా సంస్థలు అధికారా నిధులు ఆధిపత్యం వంటి అంశాలలో ఘర్షణలు సృష్టించే స్థానిక అభివృద్ధి విఘాతం కలిగిస్తున్నాయ పెంట్లవెల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య తన నివాసంలో ఫ్రంట్ మీడియా ప్రజా జ్యోతి పత్రిక రిపోర్టర్ గోవిందు తో ఇంటర్వ్యూలో మాట్లాడిన టీఆర్ఎస్ నేత.గ్రామాలలో సర్పంచులు లేనప్పుడు అధికారులు గ్రామ సమస్యల పైన దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించుకుంటూ కొనసాగే వారు స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత గ్రామపంచాయతీ చట్ట ప్రకారము ప్రతి ఒక్కరూ ఐదేళ్లు సర్పంచ్కు అధికారంగా గ్రామంలో హక్కు ఉంటుంది కాబట్టి గ్రామములో వీధిలైట్లు నీళ్లు బోర్లు బోరు మోటర్లు డ్రైనేజీలు సిసి రోడ్లు పలు గ్రామా సమస్యలు వార్డులో ఎక్కడ ఉన్నా సర్పంచ్ నిధుల నుండి గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే కోణంలో సర్పంచులు వ్యవహరిస్తారు, గ్రామ సర్పంచ్లు గెలిచిన వారికి కేంద్రం ప్రభుత్వం నుండి నిధులు వస్తాయి సర్పంచులు ఆ నిధులను గ్రామంలో సద్వినియోగం చేసుకుంటారు అనంతరం అధికార పార్టీలో ఉన్న సర్పంచ్ కు అయినా కేంద్ర నిధులే ప్రతిపక్ష పార్టీలో ఉన్న సర్పంచు కు అయినా వచ్చేది కేంద్ర ప్రభుత్వం ద్వారానే నిధులు ఉంటాయి.మనదేశంలో 703 వ రాజ్యాంగ సవరణకు ముందు కూడా కొన్ని సమంత సంస్థలు ఉండే ఉదాహరణగా ఉమ్మడి అతిధి యజమాన్యం సమస్త నీటి వినియోదారులకు సమాన వంటివి 73వ సార్లు అనంతరము అనేక రాష్ట్రాలలో విభిన్న రకాల సమంతరం ప్రవర్తన ఏర్పడి దీంతో జిల్లా పరిషత్ అధికార పరిమితం అయ్యాయి దీతో జిల్లా పంచాయతీ అధికారులు పరిమితం అయ్యారు కేంద్రము లేక అంతర్జాతీయ సంస్థల నుంచి వచ్చే నిధులు నేరుగా ఏజెన్సీ పిల్లకు పడడం ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల స్థానిక సమస్యలు తగిన పరిష్కారం కష్టమవుతుందని గతంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి 2 ఓకే లు మంత్రి శాకత్వ శాఖ పరిధిలో ఉండేవి తర్వాత గ్రామీణ అభివృద్ధి విభాగాన్ని పేరు చేసే ప్రత్యేక మంత్రి తత్వ శాఖ ఏర్పాటు చేశారు పథకంగా గ్రామాలలో రాజకీయ హక్కులను మారింది నిధులు సమస్యల వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిండిపోయాయి గ్రామపంచాయతీ చట్ట ప్రకారము ప్రతి ఐదేళ్లు ఎన్నికలు పంపిణీ రకరకాల కారణాలతో ఈ మొబైల్ నెంబర్ పంచాయతీ బాలల్లో గ్రామ స్వరాజ్యం సాధించిన ప్రజల గొడవ ద్వారా ప్రజాస్వామ్యం సాధించిన ఉద్దేశం ప్రస్తుత లోపాలలో తెరిచింది గ్రామపంచాయతీల యువకులు ప్రతి ఒక్కరు దళాపతినేని గ్రామ పంచాయతీకి కృషి చేయాలి అదేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి అప్పుడే గ్రామం బాగుంటది గ్రామాలలో అభివృద్ధి కనపడుతుంది.

